50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18 | ప్రతి 50 పైసలు | శుక్రవారం 28-11-1980

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 48

28-11-80 నుండి
నెల్లూరు వినాయకలో
విశ్వశాంతివారి
కంచుకోట
రోజూ 3 ఆటలు
యన్. టి. రామారావు,
దేవిక, సావిత్రి మొ॥

Exide
BATTERY
AUTHORISED DEALERS
GUPTHA AGENCIES
Opp: SURI DRESSES
TRUNK ROAD - NELLORE

# జనార్ధనరెడ్డిదే పేచి అయింది!

## విస్తరణకు తాజా ముహూర్తం డిసెంబరు 1?

మంత్రివర్గవిస్తరణ విషయం ఇంతవరకు ఎన్నో వాయిదాలో ఏమో మేము లెక్క పెట్టుకోలేదుకాని, ముఖ్యమంత్రి అంజయ్యగారు స్వయంగా ప్రకటించిన 28 తేదిని కూడా ఆవాయిదాల జాబితాలో చేర్చుకోవచ్చునని విస్తున్నది. ఆశ్చర్యకరంగా ఇది తేలన్న, ఇది వ్రాస్తున్న సమయానికి 28 న తేది ప్రమాణస్వీకారం వుండబోదనే రాజకీయవర్గాలు దృఢంగా విశ్వసిస్తున్నాయి.

ఈవిధంగా ఎందుకు వాయిదాలు పడుతున్నదో ఖచ్చితంగా తెలియదుకానీ, ముఖ్యమంత్రిగారి జాబితా ప్రధాని ఇందిరా గాంధీకి ఆమోదయోగ్యం కాకపోవడమే కారణంగా వుండవచ్చునని వూహిస్తున్నారు. గతపర్యాయం జాబితాసమేతంగా సమావేశానికి ఢిల్లీకిపోయినప్పుడు శ్రీ అంజయ్యగారు ఒకజాబితా తీసుకొనిపోయి ప్రధానికి చూపించారని, ఆమె అందులో కొన్ని పేర్లను ఆక్షేపించి, పి. వి. తో మాట్లాడమని చెప్పిందని తెలుస్తున్నది. పి. వి.తో మాట్లాడమనడమంటే అందులో ఆమె మార్పులను కోరుతున్నదనేదానికి సూచనని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పుడు మళ్ళీ ఆ జాబితాను ముఖ్యమంత్రి తనదూతఅయిన ఇంద్రసేనరెడ్డి ద్వారా అధిష్టానవర్గం ఆమోదానికిపంపి వున్నారని, బుధవారం సాయంత్రంవరకు

—కొరవ 7వ పేజీలో


## నెల్లూరు మంత్రిత్వం

నాలుగు ప్రాంతాలలోనేవుంది. నెల్లూరు మంత్రిత్వాన్ని గూర్చి మంత్రి కాబోయే ఒక తెలంగాణా నాయకుడు ఈ విధంగా వ్యాఖ్యానించారు.

ఒకే మంత్రిత్వం, అదీ రెడ్డికే వుంటుంది.

ఈ క్షణంలో మంత్రుల జాబితా నలంకరించివున్న పేరు జనార్దన రెడ్డిది.

—కొరవ 7 పేజీలో




వంశీకృష్ణా మూవీస్
వంశవృక్షం
కథ డా॥ ఎస్.ఎల్.భైరప్ప. కెమెరా బాబా ఆజ్మీ
సంగీతం కె.వి.మహదేవన్ పాటలు డా॥ సి.నా.రె
రచన ముళ్ళపూడి వెంకటరమణ
నిర్మాతలు హరిశ్చంద్రారెడ్డి. అరుణారాఘవరెడ్డి
దర్శకుడు బాపు
నెల్లూరు 'రాధ' లో రెండవ వారం
పంపిణీ : బి. బాలకృష్ణారెడ్డి

హోటల్ రేట్లు తగ్గించమని హెచ్చరిస్తే ఎవరూ ఖాతరు చెయ్యలేదు
బియ్యం, చక్కెర మార్కెట్ నుంచే మాయమయ్యాయి; కాని ప్రభుత్వం
ఏమీ చెయ్యలేకపోతూంది .... ....

# వ్యాపారులనుచూస్తే ప్రభుత్వానికి జంకు దేనికి?

చుండి జగన్నాథం

దేశమంతటా రైతాంగం ఆందోళన చేస్తున్నది. రాజకీయపక్షాలు దానిని వాడి వేస్తున్నవి. పరిపాలించే పక్షాలు, కేంద్రంలో, రాష్ట్రాలలో దానిపట్ల ఏవిధంగా ప్రవర్తిస్తావో దానినిబట్టి కల్లోలం పెరుగుతుందా, తరుగుతుందా అనేవిషయం ఆధారపడి వుంటుంది.

ఇదివరకు ఎవరూ రైతుల విషయం పట్టించుకోలేదు. చిన్న, సన్న, మరీ పేద రైతులు విధిలేక వ్యవసాయం సాగిస్తూ, ప్రభుత్వ ఏజన్సీలద్వారా లభించిన సౌకర్యాలను పొందుతూ, కాలం గడుపుతున్నారు. సంపన్న రైతాంగం పవర్ లో వుండేవారిని ఆశ్రయించుకుంటూ ప్రయోజనాలను కొన్నిటిని సాధించుకుంటూ కాలం గడిపేవారు.

చివరకు పెద్దలకుగానీ, చిన్నలకుగానీ వ్యవసాయం గిట్టక, నానాహైరానా పడిపోతున్నారు. కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్ర. అన్నిటా ఆరేగాడవ

గుజరాత్ లో కాల్పులవరకూ పరిస్థితి వచ్చింది. మహారాష్ట్రలో ఆందోళనాపరులు తమవాళ్ళను విడిపించుకపోలేక జైళ్ళ ముందు ధర్నాలు చేసేవరకూ వచ్చారు.

ఇది పార్టీలకు అతీతమైన ఆర్థిక సమస్య. సర్వోదయ నాయకుల సహాయంతో పార్టీలన్నీ (అధికారపక్షంతో సహా) కలిసి వ్యవసాయం గిట్టుబాటయ్యే మార్గాన్ని అన్వేషించక తప్పదు. అట్టి అన్వేషణ సఫలమైతే పంటలకు మంచి ధరలు రానేవస్తవి.

° ° °

ఆర్డినెన్సుల రాజ్యమా అదీ అని పత్రికలవాళ్ళు పార్లమెంటులో గగ్గోలు చేసినవి. ఐతే, ఆర్డినెన్సులను సద్వినియోగం చేసి, ధనవరులను అదుపులోకి తెస్తే, పరిస్థితి ఉపశమిస్తుంది. ఆర్థికంగా దుష్టమైన వ్యవహారానికి కారకులైన వారిని పట్టక, తమకు గిట్టనివారిని అధికార్లు అరెస్టుచేస్తే, పరిస్థితి విషమిస్తుంది.

ఒక్క దృష్టాంతం తీసుకొంటే మన రాష్ట్రంలో ఆహారోత్పన్న విక్రయ కాలంలోని ధరలకు అదిరిపోయి జనం హాహాకారాలు చేస్తే, కొత్తగా వచ్చిన అంజయ్య సర్కార్, హోటళ్ళకు

—కొరవ 8 వ పేజీలో

## యెంగిలాకులు

—వచ్చిపులుసు వేంకటేశ్వర్లు

యెంగిలాకులు
యెగిరొచ్చి నాకే
తెల్లారి సన్నా నీ
నిన్ను చూపిచ్చుదనిపిస్తుంది
ఈ ప్రపంచానికి
నిన్నెందుకు పెట్టకూడదని?
జగపతి
గొంతెందుకు నొక్కకూడదు?
ఎక్కడున్నాడు జగపతి?
ఎక్కడున్నాడు?
కళాత్మాల లేంబడి
దాసై, బందీయైయున్నాడు?
ఉంటే, దురిలో, బరిలో ఉంటే
సమతను
మమతను
చిరిచెండుకింత కాలంపడుతుందా?
ఒరే నరుడా,
కంటికి కనబడని
శక్తిపై ఆధారపడి
అల్లాడుతూ మెదులురా?
సాంమైన జగత్పతి నీవేరా?
సృష్టాన్నం పెట్టిన నిన్ను,
యెంగిలాకను చేసి
విసిరివిరి వేసింది మోసం?
ఎవరి కరాళ కబంధహస్తాల్లో
నీమానం నిరికకారికమైంది?
నీవు గుర్తుతెచ్చుకో!
నీవు విశ్వమునందరుడివి.
విశ్వకళ కరుడివి.
భిక్షపాత్రలు పట్టుకునేందుకు
యెంగిలాకులు నాకేందుకు
నీకు సిగ్గులేదూ?
నీ నరాలలో అనంతశక్తి వుంది.
విశ్వకళ విశ్రమించి మేలుకో!
తెల్లారాదదంకాదు
వెంపపెట్టు పెట్టడం నేర్చుకో!
కంటనీరు పెట్టడంకాదు.
కంటనిప్పులు కురిపించడం నేర్చుకో!
వైశ్వం, సైన్యం కల్పించేయ్
ధైర్యం, సాహసం సొంతంచేసుకో
ఈ నింగి నీది, నిప్పునీది
నేల నీది నేలతల్లి పంపద నీదికాదా?
తోలెపారపైది
త్యాగాలు కురిపించు
భిక్షపాత్ర విసరివేసి
రూకపీడిత విస్ఫులింగాలు
కురిపించు,
పిడికిట నేనుంటాను
నా అమేయ సేవాశక్తి
నా అనంత రవనశక్తి
నీ అపార దేహశక్తి
కలసి ప్రళయాగ్ని
సృష్టిస్తాంరా.

[బాలకృష్ణ 'నవీన్' ''యూజేపతే'' ఆధారంగా]




## ఈవారం....

### ఉపఎన్నికలు.

### కాంగ్రెస్ ఐ విజయం

ఆరు ఉత్తరాదిరాష్ట్రాల్లో 16 శాసన సభ స్థానాలకు జరిగిన ఉపఎన్నికల్లో పది స్థానాలు కాంగ్రెస్ ఐకి దక్కాయి. భారతీయ జనతాపార్టీ, లోకదళ్ కు చెరిరెండు, జనతాపార్టీకి ఒక్కస్థానం వచ్చాయి.

ఈ ఉపఎన్నికల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు- ఒరిస్సా శ్రీ జె. బి. పట్నాయక్, మహారాష్ట్ర శ్రీ ఎ.ఆర్. అంతులే, రాజస్థాన్ శ్రీ జగన్నాథ్ పహాడియా మంచి మెజారిటీతో గెలుపొందారు. పైరే కాదు; గెలిచిన కాంగ్రెస్ ఐ అభ్యర్థులందరికీ మంచి మెజారిటీయే వచ్చింది; ఓడినవాళ్ళు మూడ్డాయిగువేల తేడాతో ఓడారు. మొత్తమ్మీద కాంగ్రెస్ ఐకి 57 శాతం, లోకదళ్ కు 12 శాతం, భా. జ. పా. కు 10 శాతం ఓట్లు లభించాయి.

ఉత్తరాదిరాష్ట్రాలలోకూడా ఇందిరా గాంధీపట్ల మోజు తాస్తిగావుందని ఈ ఎన్నికలు నిరూపించాయి.

### అస్సాం అరాచకం

అస్సాం ఆందోళనలో అరాచకం ప్రారంభం సూచించింది. పోలీసు కాల్పులు, ఘర్షణలతో, మొన్న 24 తేది ఒక్కరోజే నలుగురు చనిపోయారు. ఇది ఇంకా నివురుగప్పిన నిప్పుగానే వుంది. ఎందుకంటే పరిష్కారం వంటిది.

### బ్రిటీషు యువరాజు

బ్రిటీషు యువరాజు ప్రిన్స్ చార్లెస్ 24 తేదీ భారతదేశం వచ్చారు; 14 రోజులు ఇక్కడ వుంటారు. రాచమర్యాదలన్నీ జరుగుతున్నాయనుకోను.

### మణిపూర్ రాజీనామా

మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ రాజకుమార్ దోరేంద్రసింగ్ రాజీనామా చేశారు. అయినా ఎవ్వే దేశానికి రాయబారిగా పంపుతారట

### మతకల్లోలాలు

యు. పి. రాజధాని లక్నోలో మళ్ళీ మతకల్లోలాలు; ముస్లింలలోని షియా, సున్నీ వర్గాలు మొహరం రోజు రగడకు దిగారు. కర్ఫ్యూ, అరెస్టులు మామూలే!

### భూకంపం

ఇటలీలో 24 తేది తెల్లవారఝామున పెద్దభూకంపం, 500 మందికి పైగా శిథిలాలలో సమాధి అయిపోయారు.

### నాసిక్ ఆందోళన

వ్యవసాయోత్పత్తులకు అధిక ధరలు చెల్లించాలని కోరుతు మహారాష్ట్ర రైతులు ప్రారంభించిన ఉద్యమం కొనసాగుతూనే వుంది! నాసిక్ లో ఉధృతంగా జరుగుతున్నది. రైళ్ళనిలిపివేత, జైళ్ళ నింపివేత, బందులు, ధర్నాలు .... అన్నీ మామూలే!

### నంబుయిస్ గ్రామం

నంబుయిస్ పేరుతో ఒక వివాదాస్పదమైన, ఒక గ్రామం నెలకొల్పడానికి పంజాబ్ ప్రభుత్వం కేంద్రం ఏకరాలు కేటాయించింది. దుఃఖించిన దున్నే ప్రయత్నమేమో!

### మార్క్సిస్టుల దురాగతం

కేరళలో అరాచకానికి అంతూ, పొంతూ లేకుండాపోతున్నది. మార్క్సిస్టులు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య మారణహోమం కొనసాగుతూనేవుంది. దానికితోడు మొన్న 20 తేదీ త్రివేండ్రంలోని ఒక కాంగ్రెస్ ఐ కేసుమీద దాడి చేసి భవనం, పత్రికా కార్యాలయం ధ్వంసం చేశారు. పీకింగ్ మార్క్సిస్టు యువజన కార్మిక

—కొరవ 12వ పేజీలో

# శివారెడ్డి పద్యాలు

### నెల్లూరుకు మంత్రి

నెల్లూరుకు మంత్రెవరని
మళ్ళీ మళ్ళీ అడుగుతారు మమునేదిగా?
వెళ్ళొద్దు! మీకు తెలియద
నెల్లూరున నలామీకు చెప్పేశారా!

రాజకీయములకు రాజీనామగోకి
రాలకాలమైంది స్వస్తిచెప్పి
పీకు పనికిరాదు యీరాజకీయాల
మంత్రతంత్రములకు మట్టిబుర్ర!

మంత్రెవ్వరైన మామూలుకొచ్చేది
ఏమిలేదు గద్దెయెక్కినాక
దిగువచ్చినాక ఎక్కడి వాకాన్త
నైపుణత్తు, కాదు కలిమహత్తు!

మంచివాడె నేదురుమల్లి, నల్లపరెడ్డి
దిట్ట, వెంకటరెడ్డి గట్టివాడె,
ధీమంతుడు సుందరరామయ్య మొనగాడె,
పెళ్ళకూరు వీరి ప్రియశిష్యుడు!

విన్నవించ వారికున్న సన్నదుల్ని
కొన్నికొన్ని, మీరె ఎన్నుకోండి
మంత్రెవ్వరైతె మీకు మాకూ వేలా
ఆలోచించి త్వరలో అంకితిది!

### పెళ్ళిళ్ళు

పెళ్ళిమీద పెళ్ళి నెల్లూరుపట్నమ్ము
గల్లుమంది, ఇల్లు ఘల్లుమంది
అన్నపూరిగ దావు కాయుత్త్రమైయున్న
పెళ్ళనంటె కవికి పల్లుపులేయు!

ఎందకొరకు తొల్లి ఏర్పాటుజేరారా
మానవుల్లే, తిరిగి చేసికొరకు
పాం జేసి కొత్తపాయాన్ని వృద్ధాప్య
ము లగ్గురావో కొంచెబ్రహ్మ!

### ముని అర్థు

పెళ్ళికార్డుజూచి ఉక్కిరిబిక్కిరైనాను
అల్లినావు శిల్పపద్ధేటు
నైపుణ్యంక అర్థు ప్రతివాడి బుర్ర
అలవడద్ది, వనము అదోగిప్పు!

ఎమ్మెల్యేకుకొల్వ, ఎమ్మెల్సీకొకకొల్వ
యున్నై లాభమేమి? యూరికిస్తే
ముక్తిమ క్తివుంది ముని అర్థు! పద్యాలు
అడిగినన్ని, కొట్లు అర్పుదాం!

### జ్ఞానసుప్రియ

మెత్తనోరు మామ, అత్తమ్మ భూదేవి,
మగడు యించుమించు మల్లెమొగ్గ,
అణిమ తెలీవు జ్ఞానసుప్రియ! రావి
అబ్బె రంగులీను అవరంజిక! ★

## పెన్నా అలలు

(4వ పేజీ కొరవ)

అప్పుడు తిక్కవరపు రామిరెడ్డి గృహం 'శాంతినికేతన' నామాంకితం. శ్రీ.గో.రె ప్రతాపమూ యిది! వెంగాయమంచి తెల్ల నెల్లూరులో నాటి వేటంటా! కావచ్చు అక్కడ దినచేరారు ఈ అహింసావులి. హర్నామ్‌సింగ్. తామ యారి శివరామయ్య (పాపం, యిప్పుడెవరికి గుర్తు ఆపేరు) అర్పతించిన సభ పురమందిరంలో జరిగింది. అంతటితో సింహ సంధ్యారం సమాప్తికాలేదు. మరుకో ఆ సాయంకాలం మరోసభ. అందులో ప్రసంగవిషయాలు-నిర్మాణ కార్యక్రమం, ఖద్దరు ధారణ, మద్యపాన బహిష్కారం, అస్పృశ్యతా నిర్మూలనం. గాంధీకి తరువు చరులు సంగనామం పెట్టిందీ నిర్మాణకార్యక్రమ విషయంలోనే. మోతీలాల్ నెహ్రూ, చిత్తరంజన్‌దాస్ లాంటి వ్యక్తిత్వాలు నవ ధనాఢ్యులు. తాము చర్చినాపేరే చర్చ ముట్టం, రాట్నం తిప్పం, నూలు వడకం, కాంగ్రెసు సభ్యత్వం ఏమైనా ఖద్దరు నూలుకోటాయివ్వం అని 'నో చేంజర్స్'కు 'నో! నో!' అని జవాబుచెప్పిన 'ప్రో చేంజర్లు'. వీరికి శాసనసభలంటే మోజుగాడు గాని, కోటలో పాగావేసినట్లు శాసనసభల్లోపలచేరి ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టి మూడుచెరువుల నీరుతాగిస్తాం చూడండి మా (వాక్) ప్రతాపం అని వగ్గెడి పలుకులు పల్కారు. సరేమిరా, శాసనసభాబహిష్కారం కొనసాగాల్సిందేనని మొండిగా మొరాయించినా. సహాయనిరాకరణోద్యమం క్రైస్తను బలిపించి 1924 లో రామా ఈశ్రీకృష్ణ జన్మస్థానానికి' ఏగాక, మేకులాంటి గాంధీజీరా ఏకైపోయారు. 'సరే మాఇర్మ' అన్నారు. ఇలా ఏర్పడిందప్పుడు 'కాంగ్రెసు ఖిలాఫత్ స్వరాజ్ పార్టీ'. ఇందిరమ్మ తాత మోతీలాల్, సిద్ధాంత శంకర్‌రే తాత సి. ఆర్. దాసు, పటేల్ అన్న వి. జె. పటేల్- వీళ్ళంతా శాసనసభలో మహాసనాధీనులైరి.

హర్నామ్ సింగ్ ను సాగనంపుదాం, ఆంజనేయస్వామిగుడిలో శ్రీరామ కర్తవ్యాం గురించి మాట్లాడారట. ఆంజనేయుడు అస్ఖలిత బ్రహ్మచారి, ఆయన దేవాలయం లోనా స్త్రీల ప్రస్తావన! అయినా రాముడికలాగో సీతకలాగేకదా! 'రామయ్య మా తండ్రి సీతమ్మ మాతల్లి' తరహా. శ్రీసీతారామదాసుడుకదా శ్రీమదాంజనేయుడు! కాబట్టి అపరాధమూలేదు, అపచారమూకాదు, స్త్రీ ప్రస్తావన అయినా అది 'శృంగారం' కాదు "కర్తవ్యం"- భోగంకాదు, బాధ్యతల ప్రకంప. పొణకా కనకమ్మ, ఒరుగంటి మహాలక్ష్మమ్మ, కందాళై యతిరాజమ్మ- 'ఆడు' పులులు, 'ఆడ' అవతేదంటోయ్!) పాల్గొనివుంటారు. జైలు కాపలపు టారు. ★

## ప్రభుత్వం జంకు

(1వ పేజీ కొరవ)

మానులంతో సంప్రదించి, ఆ తర్వాత ధరలు తగ్గించవివారిపై చర్యలు తీసుకోబడుతవని అంటే, హోటళ్ళ యజమానులకు ఎన్నిగుండెలుండెనో కాని, చర్యలకు బెదిరిపోతామా!-అని ఆందోళన ధోరణిని వ్యక్తంచేసి తిరుగబాటు చేసినారు. వెంటనే ఏంచేయవలని వుండెనో సర్కార్‌వారికి తెలియని విషయంకాదు. కాని, మళ్ళీ పిలిచి మాట్లాడినారు. ఆ తర్వాత ఏటువంటితంత్రం జరుగుతున్నదో, వినియోగదార్లకు ఎంతబాధ కలుగుతున్నదో జగద్విదితం. మళ్ళీ ప్రభుత్వానవెన మంతలింపుడా జరిగినవి. బజార్ వాక్యాలు వెల్వడినవి.

ఇంతేనా! ప్రభుత్వమనేది వుండేది ఇందుకేనా? దానికి ఎందుకీ జంకు? ప్రజాపీకం సర్వం ప్రభుత్వాన్ని బావరుస్తుంది. చర్యకు అది పూనుకుంటే!

ఈ వందల్లంధేనాటికి చర్యలే జగ్గివుంటవో లేక హోటళ్ళవారు తమ తంత్రాన్ని వినర్తించి న్యాయంగా ప్రవర్తించడానికి ఆరంభిస్తారో తెలుస్తుంది.

○ ○ ○

దేశమంతా ఇదే కథ అనుకోండి. పంచదార, బియ్యం ఈ ధరలకు ఇక దొరుకుతవని అన్నారు. ధరలమాట దేవుడెరుగు, అసలు సరుకులేవీ? కాగడా పెట్టి వెతికినా కన్పించవే!

పార్టీలు ఒకదాన్ని ఒకటి నిందించుకుంటే, సీకూ నాకు వచ్చిన లాభంఏమిటి?

మనువటి వారూ, ఇప్పటివారూకూడా మన పరిస్థితిని మెరుగుపరచకపోతే మనకుదిక్కెవరు? అని ప్రజలు దిగ్భ్రాంతి చెందివున్నారు.

ఇది ఒక పార్టీని దుయ్యబట్టడానికి ఇంకొకపక్షాన్ని లేక పక్షాలనూ నిందించడానికి వ్రాసిందికాదు.

అందరూ దాగా ఆలోచించండి దేశహితానికి ఏది అవసరమో అది చేయండి. ఒక్కరే చేయండి, కలిసిచేయండి, ఇంకా పెద్దలసాయాన్నికోరి ఉభయులమధ్యల్ని గట్టెక్కించండి. ఏమైనా చేయండి ఒక దారిని మాకు దొరికించండి.

○ ○ ○

మన దేశంలో మనం చేయదలచుకున్నది టర్కీలో చేయబోతున్నారు. అక్కడ ఏర్పడిన మిలిటరీరాజం త్వరలో రాజకీయపక్షాలకు రాజ్యాన్ని అప్పగిస్తా అని చూస్తున్నది.

అందుకై రాజ్యాంగంలో కొన్నిమార్పులను తలపెట్టింది. ప్రజల ప్రతినిధులు ప్రజలకు బాధ్యులై వున్నట్లుండకపోతే వారిని తొలగించే మార్గాన్ని ప్రవేశపెట్టవలెననీ, పార్టీలను అమాంతం మార్పిడి చేసేవారికి ఆదరణ, గుర్తింపు లేకుండా చేయవలెననీ సర్కార్ వారు ఆలోచిస్తున్నారు.

○ ○ ○

ఈ యుద్ధం, పిచ్చి నాయకులారా, మా కెవ్వరికీ ఉపయోగంలేదు, అగ్రరాజ్యాలు దూరముననే శాంతి చేసి అని లోకమందలి బుద్ధిమంతులందరు- ఐక్యరాజ్యసమితితోసహా- ఇరాన్, ఇరాక్ రాజ్యాలకు సలహా యిస్తున్నారు. షియా-సున్నీ, అరబ్- పర్షియన్ అగడాల కారణాల ఇందులో కొన్ని ఇమిడివున్నా, పరిస్థితం ఇరువైపుల మద్దతుదార్లు కేవలం షియాలుకాదు, కేవలం సున్నీలు కాదు- కేవలం అమెరికాకు సన్నిహితులుకాదు, కేవలం రష్యాకు దగ్గరివారుకాదు.

తమతమ పవర్ పాలిటిక్స్‌ద్వారా ఇష్టం వచ్చిన పక్షాన్ని ముస్లిం రాజ్యాలు బలపరుస్తున్నవి. ★



